



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 15 జనవరి 2026 పేజీలు 10

# టికెట్ల యుద్ధం...!




- ఇంకా ఖరారు కాని రిజర్వేషన్లు, వేడెక్కిన రాజకీయం
- ప్రధాన పార్టీల్లో టికెట్ల కోసం పోటా పోటీ
- టికెట్ కోసం ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు
- ఎమ్మెల్యేలు, పార్టీ నేతల చుట్టూ అభ్యర్థుల ప్రదక్షిణలు
- జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలో 1,75,974 ఓటర్లు
- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం, అత్యధిక ఓటర్లు షాద్‌నగర్‌లోనే

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 14) :** మున్సిపల్ ఎన్నికలు ఇంకా అధికారికంగా ప్రకటించక ముందే రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రిజర్వేషన్లు ఖరారు కాలేదు.. ఎన్నికల నోటిఫికేషన్ కూడా వెలువడలేదు... అయినా సరే ప్రధాన రాజకీయ పార్టీల్లో టికెట్ల కోసం పోటా పోటీ మొదలైంది. మున్సిపల్ పాలనపై పట్టు పట్టు సాధించడమే లక్ష్యంగా అన్ని పార్టీలు ముందస్తు వ్యూహాలతో కదులుతున్నాయి. ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీతో పాటు ప్రతిపక్షంలోనూ ఆశావహుల హడావుడి మొదలైంది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు, వారి అనుచరులు,

మిగతా 2లో

# ముగ్గుల్లో మెరిసిన సంస్కృతి

- నాగారం డివిసన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు: మాజీ చైర్మన్ చంద్రారెడ్డి





**కీసర, మేజర్ న్యూస్ (జనవరి 14):** జిహెచ్ఎంసీ నాగారం డివిజన్ పరిధిలోని వెస్ట్ గాంధీ నగర్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం రంగురంగులుగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ, సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే పండుగలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ నాగారం డివిసన్ మరియు కాలనీ వాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ కూడా పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా కాలనీ క్యాలెండర్‌ను కూడా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి వేడుకలను విజయవంతం చేశారు.

## అమెరికాలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీలో.. గౌరవ డాక్టరేట్ అవార్డు కమిటీ సభ్యునిగా గౌని నర్సింహగౌడ్



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 14) :** అమెరికాలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీలో.. గౌరవ డాక్టరేట్ అవార్డు కమిటీ సభ్యునిగా గౌని నర్సింహగౌడ్ నియామకమయ్యారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఆవురుపల్లికి చెందిన గౌని నర్సింహగౌడ్ అవకాశం దక్కడంపై మాడ్గుల మండల ప్రజలు, రాజకీయ, సామాజిక, విద్యారంగాలకు చెందిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను గుర్తించి, వారికి గౌరవ డాక్టరేట్ అవార్డుల ప్రధానం చేసే ఎంపిక ప్రక్రియలో నర్సింహగౌడ్ కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా యోచనలో సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్..?

- కాంగ్రెస్ పార్టీకి రాజీనామా యోచనలో సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్..?
- పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే సంపత్ పై వేటు వేసే దిశలో ముందుగానే పార్టీ పెద్దలు
- ముందుగానే కనిపెట్టి రాజీనామా కు సిద్ధమైన సంపత్
- స్నేహం కోసం త్యాగం చేస్తా అంటున్న డాక్టర్ సంపత్

**తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 14):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మరియు ప్రముఖ డాక్టర్ ఐన డాక్టర్ సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు.డాక్టర్ సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తాండూరులో రెండు రోజుల నుండి రాజకీయ నేతల్లో ఎక్కడ చూసిన చర్చ జరుగుతుంది.ఇందుకు సంబంధించి

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
గురువారం
15 జనవరి 2026

# తాండూరు మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం వివిధ పార్టీల్లో పెరిగిపోతున్న అభ్యర్థులు

- తాండూరు మున్సిపల్ చెర్మన్ పీఠం కోసం వివిధ పార్టీల్లో పెరిగిపోతున్న అభ్యర్థులు
- అధికార కాంగ్రెస్ పార్టీలో కొత్తగా కొందరు వ్యాపారులు
- పోటీకి సిద్ధంగా ఐదు మంది ఉన్న కొత్త నేతలు రంగంలోకి
- ఆర్థిక బలం ఉన్న వారు రంగంలో ఉన్న, తర్వాత వచ్చే ఇబ్బందుల కన్నా ముందే జాగ్రత్త పడుతున్న పార్టీ పెద్దలు
- తాండూరు ప్రాంతం అభివృద్ధిలో దిట్టగా సాగిపోతున్న ఎమ్మెల్యే వ్యూహం ఈ ఎన్నికల్లో అంతుచిక్కాడం లేదు
- బీఆర్ఎస్ పార్టీ నుండి నర్సిములు లేక వారి ఫ్యామిలీ ఖారారు
- బీజేపీలో అభ్యర్థుల వేట
- తాండూరు దాదాపుగా బీసీ రిజర్వేషన్ ఖారారు
- మెన్-ఉమేన్ అనేది త్వరలో తేలనుంది




**తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 14):** తాండూరు మున్సిపల్ చెర్మన్ పీఠం కోసం వివిధ పార్టీలో పోటీ పెరుగుతూనే ఉంది మున్సిపల్ ఎన్నికల హడావుడి మొదలైనప్పటి నుండి అభ్యర్థులకోసం పార్టీల వేట, ఆర్థిక బలం ఉన్న వారు పోటీకి సిద్ధం కావడం,రోజు రోజుకు కొత్త వ్యక్తుల పేర్లు బయటకు రావడంతో ఆశపడుతున్న అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా,వార్డుల లెక్క,పోలింగ్ భూత్ ల సంఖ్యఅన్నీ జరిగాయి.తీరా రిజర్వేషన్స్ ఖారారు కావడమే మిగిలింది.తాండూరు మున్సిపల్ లో గతంలో మాదిరిగానే 36వార్డుల్లో అన్నీ ఎన్నికల వ్యవహారాలు పూర్తి చేశారు. 36 వార్డులల్లో మొత్తం ఓటర్లు 77వేల 29మంది ఓటర్లు ఉండగా ఇందులో మహిళలు 39వేల 525,పురుషులు 37వేల 499మంది,ఇతరులు ఐదు మంది ఉన్నారు.ఐతే వార్డుల వారిగా లెక్కలు వేసుకొని ఆయా పార్టీలకు చెందిన నేతలు రంగంలోకి దిగుతున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ నుండి ముందు నుండి చెర్మన్ పీఠం కోసం సీనియర్ నేతలైన రవి గౌడ్,మురళీకృష్ణ గౌడ్,బాల్ రెడ్డి, అబ్దుల్ రాహుఫ్,నర్సిములు,గౌరీ రాములు,పేర్లు ప్రచారంలో ఉన్నాయి తాజాగా మరికొందరికి పేర్లు రెండు మూడు రోజుల నుండి వినబడుతున్నాయి.తాండూరు గంజ్ కి చెందిన కొందరు వ్యాపారస్థులు కూడా పోటీలోకి వస్తున్నట్లు పార్టీ పెద్దల అండ కూడా ఉన్నట్లు ప్రచారం సాగుతుంది.

తాండూరు ప్రాంతం అభివృదిలో దూసుకపోతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కూడా అచి తూచి వ్యవహారిస్తున్నారు.బుయ్యని బ్రదర్స్ తనకంటూ ఒక్క ప్రత్యేక బలమైన క్యాడర్ ఉండాలి అని పట్టుదలతో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.బీఆర్ఎస్ పార్టీ నుండి దాదాపుగా సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల నర్సిములు, పేరు ఖారారు చేసినట్లు చెప్పవచ్చు.బీజేపీ పార్టీ అభ్యర్థి కోసం ఆ పార్టీ వేటలో ఉంది ఇక మున్సిపల్ లో ఉన్న 36 వార్డులల్లో కౌన్సిలర్స్ కోసం అన్నీ పార్టీల్లో పోటీ చెసే అభ్యర్థుల సంఖ్యపెద్దగానే ఉంది ఆయా పార్టీలకు చెందిన చెర్మన్ క్యాండెట్ ఎవరూ అనేది తెలగానే కౌన్సిలర్స్ అభ్యర్థులు ఎవరూ అనేది తేలిపోనుంది మొత్తం మీద రిజర్వేషన్స్ ప్రకటన వస్తేనే రాజకీయ వేడి మొదలు కానుంది.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా యోచనలో సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్..?

*మొదటిపేజీ తరువాయి...*

తాండూరు సూర్య ప్రతినిధి బుధవారం నాడు సాయంత్రం డాక్టర్ సంపత్‌ను సంప్రదించగా ఔను స్నేహం కోసం పార్టీకి త్వరలో రాజీనామా చేయనున్నట్లు పేర్కొన్నారు.తాండూరు పట్టణంతో పాటు తాండూరు నియోజకవర్గం లో డాక్టర్ సంపత్ కుమార్ కు ప్రజల్లో మంచి పట్టు ఉంది గతంలో తన సతీమణి ఐన సునీత సంపత్ ను తాండూరు మున్సిపల్ చేర్పర్శన్ గా చేసి ఇతర పార్టీల ఆలోచనలను తలకిందులు చేశారు.తాజాగా రెండేళ్ల క్రితం జరిగిన శాసన సభ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గెలుపు కోసం బాగా శ్రమించారు.కొన్ని నెలల నుండి ఎమ్మెల్యేకు దూరం దూరంగా ఉంటున్నారు.ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిల మధ్యలో పచ్చ గడ్డి వేస్తే బగ్గుమన్న రీతిలో తీవ్ర విభేదాలు ఉన్న విషయం తెలిసిందే.ఇద్దరి మధ్య ఉన్న విబేదాల నేపత్యంలో డాక్టర్ సంపత్ తరచుగా మహేందర్ రెడ్డి తో చనువుగా ఉండడంతో ఎమ్మెల్యే బుయ్యని సంపత్ ను దూరం పెట్టినట్లు చెప్పవచ్చు.ముఖ్యంగా ఎమ్మెల్యే సోదరుడైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్బీఓఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డికి సంపత్ కు ఎందుకో గాని రాజకీయంగా బాగా శత్రుత్వం ఉంది.ఈ రకరకల తాతంగలతో మున్సిపల్ ఎన్నికలు ముందుకు రావడం,మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ చెర్మన్ గా బీఆర్ఎస్ పార్టీ తరపున నర్సిములు లేక వారి ఫ్యామిలీ రంగంలో దిగడం దాదాపుగా ఖరారు కావడం.ఇందుకు గాను కాంగ్రెస్ పార్టీకి చెందిన సంపత్ కుమార్ నర్సిములు తరపున అన్నీ తనై ముందుకు సాగుతూ అన్నీ వ్యవహారాలు నడుపాడంతో కాంగ్రెస్ పెద్దలు గుర్రుగా ఉంటూ సంపత్ పై వేటు వేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది,వారికి ఆ అవకాశం లేకుండా ముందుగానే పార్టీకి రాజీనామా చేయడానికి సిద్ధమయ్యారు.బీఆర్ఎస్ పార్టీ తరపున చెర్మన్ పదవికి పోటీ లో ఉండనున్న పట్లోళ్ల నర్సిములు తనకు మంచి స్నేహితుడు అని ఆయన గెలుపు కోసం అన్నీ రకాలుగా శ్రామిస్తా అని,ముఖ్యంగా స్నేహం కోసం కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేయనున్నట్లు పేర్కొన్నారు.రిజర్వేషన్స్ ప్రకారం చెర్మన్ పీఠం బీసీలకు, లేక జనరల్ గా కన్ఫామ్ కాగానే వెంటనే స్నేహం కోసం త్యాగం చేస్తూ కాంగ్రెస్ కు గూడ్ బై చెబుతా అని,ఒకవేల ఎస్సి,ఎస్టి, రిజర్వేషన్ ఐతే రాజీనామా చెయ్యను అని పార్టీ లోనే కొనసాగుతా అని డాక్టర్ సంపత్ కుమార్ సూర్య ప్రతినిధితో పేర్కొన్నారు.

# టికెట్ల యుద్ధం..!

జిల్లాలోని మున్సిపాలిటీలు, వార్డులు ఓటర్లు ఇలా..

| మున్సిపాలిటీలు | వార్డులు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| ఆమనగల్లు | 15 | 8,475 | 8,509 | 0 | 16,984 |
| చేవెళ్ల | 18 | 12,579 | 12,791 | 01 | 25,371 |
| ఇబ్రహీంపట్నం | 24 | 12,741 | 13252 | 0 | 25,993 |
| మొయినాబాద్ | 26 | 16,419 | 16,402 | 01 | 32,822 |
| షాద్‌నగర్ | 28 | 26,679 | 26,723 | 01 | 53,403 |
| శంకర్‌పల్లి | 15 | 10,551 | 10,850 | 0 | 21,401 |
| మొత్తం | 126 | 87,444 | 88,527 | 03 | 1,75,974 |

*మొదటిపేజీ తరువాయి...*

కుల సంఘాల ప్రతినిధులు, కాలనీ పెద్దలు వరుసగా నేతలను కలుస్తూ తమ అభ్యర్థిత్వానికి మద్దతు కోరుతున్నారు. టికెట్ ఇస్తే తప్పకుండా గెలిపిస్తాం అన్న హామిని రాజకీయ నేతల చెవుల్లో మోగుతోంది. కొందరు అభ్యర్థులు ఏ రిజర్వేషన్ వచ్చినా సరే తమకు కాకపోతే తమ భార్యకు లేదా కుటుంబ సభ్యులకు టికెట్ దక్కేలా ముందస్తుగా కర్చీఫ్ వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ధోరణి పార్టీల్లో అంతర్గత చర్చలకు, అసంతృప్తులకు దారితీస్తోంది. మున్సిపల్ చైర్మన్ సీటు విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో అమలైన రిజర్వేషన్లు కొనసాగుతాయన్న అంచనాతో చైర్మన్ పదవుల ఆశావహులు ఇప్పటి నుంచే తమ రాజకీయ కసరత్తు వేగిరం చేశారు. వార్డు స్థాయి నుంచి చైర్మన్ వరకు ఒకే సారి పోటీ తీవ్రంగా ఉండటంతో పార్టీలకు అభ్యర్థుల ఎంపిక సవాల్‌గా మారే అవకాశాలు కనిపిస్తోన్నాయి.

**అరు మున్సిపాలిటీలో 1,75,974 ఓటర్లు..**

త్వరలో మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న నేపత్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఆరు మున్సిపాలిటీల పరిధిలో 126 వార్డుల్లో 1,75,974 ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 87,444 ఉండగా, మహిళలు 88,524 ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. ఇతరులు ముగ్గురు ఉన్నారు. జిల్లాలోని షాద్‌నగర్ మున్సిపాటిలో అత్యధికంగా 53,403 ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా ఆమనగల్లులో 16,984 ఓటర్లు ఉన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం : మోమిన్ పేట ఎస్ఐ అరవింద్



మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 14): రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ అన్నారు. బుధవారం మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో క్రికెట్ ఆడుతున్న యువకుల వద్దకు మోమిన్‌పేట్ ఎస్సై అరవింద్ స్వయంగా వెళ్లి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం గురించి యువకులకు వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వేగంగా వాహనం నడపకూడదని, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటిస్తామని తెలిపారు. గ్రామంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య మోహన్, మాజీ సర్పంచ్ హరిశంకర్, మాజీ ఎంపిటిసి కుశాల్ కుమార్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారంలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు





యాలాల మేజర్ న్యూస్ (జనవరి 14): సంక్రాంతి సంబరాల సందర్భంగా ముగ్గుల పోటీ చెన్నారం గ్రామంలో మహిళలు,యువతులు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలు,సహజ రంగులు,సాంప్రదాయ నమూనాలతో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీల ద్వారా సాంప్రదాయ కళకు ప్రోత్సాహం లభించడమే కాకుండా,పండుగ వాతావరణం మరింత ఉల్లాసంగా మారింది. గ్రామంలోని మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలలో సంప్రదాయంతో పాటు ఆధునిక శైలిలో ఆకట్టుకునే ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీలో పాల్గొనగా,ప్రథమ బహుమతిని కృష్ణవేణి ద్వితీయ బహుమతి శిరీష తృతీయ బహుమతిని దీపిక గెలుచుకున్నారు. విజేతలకు ముఖ్య అతిథులుగా హాజరైన నూతన మహిళలందరికీ భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి చెన్నారం గ్రామ సర్పంచ్ సోలిపురం నవీన పవన్ రెడ్డి 150 మంది మహిళాలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాములు, మాజీ సర్పంచ్ శివకుమార్,సతీష్ రెడ్డి గోపి తదితరులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నిషియన్‌గా మహేశ్




కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 14): కొడంగల్ మండలంలోని అంగ డిరైచూర్ పీహెచ్‌సీలో 12 ఏళ్లుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ల్యాబ్ టెక్నిషియన్‌గా పని చేస్తున్న కొడంగల్ పట్టణానికి చెందిన మహేశ్ గ్రేడ్-2 ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. కరోనా సమయంలో సేవలందించి, విధి నిర్వాహణతో పాటు చదువును కొనసాగించి ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మహేశ్‌ను పలువురు అభినందించారు.

### నాగారం డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 14): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నాగారం డివిజన్ ప్రజలకు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పల్లె జీవన సౌందర్యానికి ప్రతీకగా నిలిచి, రైతుల కృషికి గౌరవాన్ని చాటుతుందన్నారు. భోగి సంక్రాంతి కనుమ పర్వదినాలు ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుని, పరస్పర స్నేహభావం, సామాజిక ఐక్యతను మరింత బలపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## విజ్ఞాన విహార యాత్రకు నవీన ఆదర్శ విద్యార్థులు






కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 14): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. ఈ నెల 10న బయలుదేరిన విద్యార్థులు నాలుగు రోజుల పాటు మహబూబ్‌నగర్‌లో పిల్లల మర్రి, జిల్లా సైన్స్ మ్యూజియం, మయూరి పార్కు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టు, కోయిలకొండ, మన్యంకొండ, వనపర్తిలో పాంపూరం, శ్రీరంగాపూరం, గద్వాల్ జిల్లాలో గద్వాల్ కోట, బీచుపల్లి కృష్ణానది, జూరాల ప్రాజెక్టు, అలాంపూర్ జోగుళాంబ తుంగ భద్రనది తదితర ప్రదేశాలను తిలకించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన విహార యాత్రలతో తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను ప్రత్యక్షంగా వీక్షించి, పూర్తి అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థుల్లో సామర్థ్యాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. అదే విధంగా నూతన పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా విజ్ఞాన వికాసం కలిగి మానసికంగా ఉత్తేజితులు అవుతారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన సర్పంచ్ అరుణమ్మ



దౌల్తాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 14): మండలంలోని నాగసర్ గ్రామంలో గృహ జోతి పథకం ద్వారా 200 యూనిట్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను సర్పంచ్ దాదాపురం అరుణమ్మ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో 200యూనిట్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా కరంట్ ను అమలు చేస్తుంది అన్నారు. సంక్రాంతి కానుకగా గృహ జ్యోతి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కపిలను అందజేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ దాదాపురం అరుణమ్మ, వార్డ్ సభ్యులు, లైన్ మేన్ ఆంజనేయులు, మధుసుదన్ రెడ్డి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో భోగి మంటల వేడుకలు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 14): జిహెచ్‌ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్ అన్నోజిగూడ యాదాద్రి పార్కు తెలంగాణ క్రీడా ప్రాంగణం వద్ద బుధవారం భోగి మంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని ప్రజలతో కలిసి భోగి మంటల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ భోగి పండుగ తెలుగు ప్రజల సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భోగి మంటలు చెడును విడిచి మంచి దిశగా సాగాలనే సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. డివిజన్ ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ ఉప సర్పంచ్ అకిటి బాల్ రెడ్డి, నానావత్ జితేందర్ నాయక్, యంజల శంకర్ గౌడ్, కొంతం ఎట్టల్ రెడ్డి, హనుమంతు గౌడ్, అల్వాల లక్ష్మయ్య, బాలగోని సదానంద గౌడ్, మొగుళ్ళ కృష్ణ, నానావత్ రంజిత్ నాయక్, బలరాజ్, రవి నాయక్, చందర్, వేణు మాధవ్, వెంకట్, రామ్‌లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో బూరుగుపల్లి ముందుండాలి

- గ్రామ అభివృద్ధి ద్యేయం
- సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి



మోమిన్ పెట్, మేజర్ న్యూస్ (జనవరి 14): అభివృద్ధి బాటలో బూరుగుపల్లి గ్రామం పయనిస్తుందని, గ్రామ అభివృద్ధి లక్ష్యమని సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు స్వంత డబ్బులతో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నీటి సమస్య తలెత్తకుండా వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రజలకు చీకటి లేకుండా వెలుగులతో పండుగా జరుపుకోవాలని ఉద్దేశంతో స్ట్రీట్ లైట్స్ పెట్టించడం జరిగిందన్నారు. విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ ,షూస్,చర్చిలో గ్రీన్ కార్పెంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి వైపు ముందుకు వెళ్దాం అన్నారు.

# మాడ్గుల మండలంలో అట్టాహాసంగా ఉప్పల జన్మదిన వేడుకలు

▶▶ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

▶▶ పార్టీ శ్రేణులతో కలిసి మాడ్గులలో విజేతలకు బహుమతులు అందజేసిన ఉప్పల వెంకటేష్








మాడ్గుల, మేజర్న్యూస్ (జనవరి 14): మిషన్భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలను బుధవారం మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలైన మహిళలకు బహుమతులు, పట్టుచీరలు అందజేశారు. ఈసందర్భంగా మాడ్గులలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, విజయడైరీ మాజీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, బిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్నెపాక మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మిషన్భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హాజరై బిఆర్ఎస్ సీనియర్నేత సూధిని పట్టాభి రాంరెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, సింగిల్విండో మాజీ చైర్మన్ తిరుమల్రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి గడ్డం పద్మకు 3వేలరూపాయల నగదు' పట్టుచీరతో పాటు ద్వితీయ బహుమతి అన్నెపాక చందనకు 2రూపాయల నగదు, పట్టుచీర అందజేశారు. అదేవిధంగా మంచి ముగ్గులు వేసిన 5 మందిలో చిక్కుడు మానస, ఏశాల సౌమ్య, అన్నెపాక వెన్నెల, చిక్కుడు లక్ష్మీదేవిలతో పాటు పెద్దమాడ్గుల చిక్కుడు మానసలకు పట్టుచీరలు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు అన్నెపాక రేణుకమహేష్, జెల్ల ఆంజనేయులుగౌడ్, దార అనూష విష్ణు, మద్దెల గణేష్,జక్కుల మల్లేష్, చిక్కుడు జంగయ్య, జల్లెల రమేష్యాదవ్, పబ్బు శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె బీరయ్య, కొత్తపల్లి శ్రీకాంత్, కోనాపురం కృష్ణ, కాట్ల శేకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గిరికొత్తపల్లిలో మాజీ సర్పంచ్ ఆదిమల్ల పద్మశ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బండారు సరితబ్రహ్మంగౌడ్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయం ముందు నిర్వహించిన ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి ఇట్టే అండాలమ్మకు 3రూపాయల వేల నగదు, పట్టుచీర, గోరటి మౌనిక ద్వితీయ బహుమతి కింద 2వేల రూపాయల నగదు, పట్టుచీరను మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ నాయకులతో కలిసి అందజేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న 12 మంది సభ్యులందరికీ చీరలను బండారి సరిత, సురిగి భాగ్యమ్మ, కామెర్ల అశ్విని, శ్యామలమ్మ, చిట్టెమ్మ వసంత, కామెర్ల దీక్షిత, శ్రీలత , విజయ , శిరీష అనూష , నందిని కావ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డుసభ్యులు కామెల్ల సురేష్, బిఆర్ఎస్ నాయకులు సురిగి దినేష్, కామెళ్ళ మోహన్, కామెళ్ళ నరేష్,, గోరటి జంగయ్య, బిరుదు శ్రీను, గోరటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చంద్రాయన్పల్లి, సంద్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతిలలో నిర్వహించిన ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ మండలాధ్యక్షులు, మాజీ ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రాయన్పల్లిలో మొదటి బహుమతికింద కవితకు 3వేల రూపాయల నగదు, పట్టుచీర, ప్రవళికకు ద్వితీయ బహుమతికింద 2వేల రూపాయల నగదు, పట్టుచీరను అందజేశారు. అదేవిధంగా సంద్రాల్లగడ్డతాండలో మొదటి బహుమతిని మనిషాకు, ద్వితీయ బహుమతిని శ్వేతకు ఆయన అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని ఇర్విన్లో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు బహుమతులు అందజేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బిఆర్ఎస్ నాయకులు బహుమతులు అందజేశారు.

# ముదిరాజ్ ఉద్యోగుల సంఘం బలోపేతానికి కృషి చేయాలి

★సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్



కందుకూరు, మేజర్న్యూస్(జనవరి 14): ముదిరాజ్ సంఘం ఉద్యోగుల సంఘం బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు.తుక్కుగూడలోని ముదిరాజ్ భవన్లో రంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశంలో జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొని నూతన క్యాలెండర్, సంఘం బలోపేతంపై చర్చించారు. నూతనంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా డాక్టర్ సన్నీళ్ళ బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ కొరివి బాలకృష్ణ ముదిరాజ్,సంయుక్త కార్యదర్శిగా ఎర్ర కృష్ణ ముదిరాజ్, ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా ఊరటి మహేష్ ముదిరాజ్లను ప్రకటించారు.ఈసందర్భంగా సంఘం తరపున నుండి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రాజమోని మహేశ్వర్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాల్వ విష్ణువర్ధన్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బూసరమోని శంకర్, జిల్లా జాయింట్ సెక్రటరీ రాజమోని చరణ్తేజ్, తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిగిద్దలో ఘనంగా గోదారంగనాయక స్వామి కల్యాణం..



ఫరూఖ్నగర్,మేజర్న్యూస్(జనవరి 14) :మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీగోదా రంగనాయక స్వాముల వారి కల్యాణం కన్నుల పండువగా సాగింది. బుధవారం ఆయలంలో అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతంర ఆలయ ధర్మకర్తలు ఎస్టిఎస్ పురుషోత్తమాచార్యులు, కేశశాచార్యులు, రాజగోపాలచార్యులు గోపీనాథచార్యులు, రంగనాధచార్యులు, శేషాద్రీచార్యులు, శ్రీనివాస్, వి.నరసింహాచార్యులు, ప్రాణేష్, అలయ ఈఓ శివకుమార్ల ఆధ్వర్యంలో కల్యాణం అట్టహాసంగా జరిగింది. స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవంలో భక్తులు ఎంతో భక్తి భావంతో తేలిపోయారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సబ్యులు గ్రాస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 14 ) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ సూచించారు. బుధవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన ఉచిత గ్యాస్ను మండలంలోని ఆరుట్ల గ్రామంలో బుధవారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రాజు మాట్లాడుతూ..మహిళల రక్షణకు, పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలన సబ్ కా సాత్ సబ్ కా వికాస్..సబ్ కా విశ్వాస్ అని కుల, మత ప్రాంత భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పున్నం రాము, మాడ్గుల బాలమణి కృష్ణ, మొర్రి పద్మ ఐలయ్య, శ్రావణ్, ఇమ్రాన్, గ్రామస్థులు లాలగారి జంగయ్య, వినోద్, సద్దాం, దన్నె మల్లేష్, అంతటి దశరథ, వెంకటేష్, లొంగరి యాదయ్య, గుడ్డిమల శ్రీను, సతీష్, ఆమంచ రంజిత్, సంతోష్ రెడ్డి, చంద్రశేఖర్, గణేష్, శివ, లబ్ధిదారులు ఆమంచ రమణ జగన్, ఎండీ మరియా బేగం ఫయాజ్, గొరిగే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

– రేగడి చిల్కమర్రిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కొందుర్గు, మేజర్న్యూస్(జనవరి 14): చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని రేగడి చిల్కమర్రి సర్పంచ్ ఏనుబోతుల శ్వేతా శివారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేగడి చిల్కమర్రిలో బుధవారం సిపిఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. టోర్నమెంట్లో ప్రథమ స్థానం పొందిన జట్టుకు 20వేలు, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు 10వేలు ఇవ్వనున్నట్లు, ప్రథమ బహుమతిని సర్పంచ్, ద్వితీయ బహుమతిని ఉప సర్పంచ్ లు అందజేయనున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జమాల్పూర్ నరేందర్ జీ, వార్డు సభ్యులు ఎం కుమార్, బి మల్లారెడ్డి, ఎన్ కిరణ్కుమర్రెడ్డి, ఎం నందిని రాకేష్, పి స్వప్న రమేష్, బి లక్ష్మి రాములు, గ్రామస్థులు ఎం బుచ్చయ్య, ఎ బుగ్గ రాములు, ఎన్ బాలయ్య, బి హరీశ్వర్రెడ్డి, కె నరసింహ్మారెడ్డి, జి వెంకట్రెడ్డి, జి ప్రవీణ్, రవి, జి నవీన్, పి రాజు, ఎం రాకేష్, ఎన్ కృష్ణారెడ్డి, బి మహేందర్, బి రాములు, జి లక్ష్మయ్య లు పాల్గొన్నారు.

# 7వ వార్డ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా : మాజీ కౌన్సిలర్ చాకలి అశోక్



శంకరపల్లి మేజర్ న్యూస్ (జనవరి 14)శంకరపల్లి 7 వ వార్డు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ,వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ చాకలి అశోక్ అన్నారు.బుధవారం రోజున 7 వ వార్డులో గత కొన్నిరోజులనుండి నీటి సమస్య తలెత్తడంతో తన స్వంత నిధులతో కొత్త బోరును వేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ లో ఇప్పటికే అభివృద్ధి పనులు పూర్తి చేశామని,మిగిలిన పనులను కూడా తనకు మళ్లీ అవకాశం వస్తే పూర్తి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్,వైస్ చైర్మెన్ వెంకట్రాంరెడ్డి,నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సం(క్రాంతి సందర్భంగా జుంటుపల్లి గ్రామస్థాయి కబడ్డీ పోటీలు

★ డీసీఎంఎస్ జుంటుపల్లి ఇంచార్జ్ వెంకటయ్య విజేతలకు బహుమతులు ప్రధానం







యాలాల మేజర్ న్యూస్ (జనవరి 14)ః సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామిణ కబాడీ క్రీడలకు ప్రోత్సహించేందుకు చేవెళ్లడిసిఎంఎస్ మేనేజర్ జుంటుపల్లి ఇంచార్జ్ వెంకటయ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు,ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుంచి జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, యువతలో ఐక్యతను పెంచడం లక్ష్యంగా ఈ పోటీలు జరుగుతాయి.విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు డిసిఎంఎస్ మేనేజర్ జుంటుపల్లీ ఇంచార్జ్ వెంకటయ్య ఆధ్వర్యంలో ట్రోఫీలు అందజేశారు గ్రామ ప్రజలందరూ పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించగలరని నిర్వాహకులు కోరుతున్నారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన జట్లు పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటాయి.చివరికి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలో జుంటుపల్లి ఆర్కే టీం గ్రామ జట్టు విజయం సాధించి ప్రథమ ప్రైజ్ శివాజీ,జూనియర్ రేండ్ల గడ్డ తండా దక్కించుకుంది అద్భుతంగా పోరాడిన గ్రామ జట్టు సెకండ్ ప్రైజ్ పొందింది.విజేతలకు గ్రామ పెద్దలు నిర్వాహకులు ట్రోఫీలు,నగదు బహుమతులు అందజేశారు.అయన ఈ సందర్భంగా మాట్లాడిన వారు కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలు యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.పోటీలు విజయవంతంగా ముగిసినందుకు నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుంటుపల్లి గ్రామస్థాయి కబడి టోర్నమెంట్ పాల్గొన్న వివిధ గ్రామాల క్రీడాకారులు డీసీఎంస్.వెంకటయ్య గోవర్ధన్ గౌడ్,అనిల్ కుమార్జగదీష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సం(క్రాంతి సంబరాలకు రంగుల వెలుగు





కీసర, మేజర్ న్యూస్ (జనవరి 14)ః జీహెచ్ఎంసీ కీసర సర్కిల్ పరిధిలోని అహ్మద్‌గూడ ఆర్జీకే కాలనీలో సంక్రాంతి పండు గను పురస్కరిం చుకుని ముందస్తు వేడుకలు ఉత్సాహంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు కాలనీ వాసుల విశేష పాల్గొనడంతో కళక ళలాడాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రేస్ అధ్యక్షుడు ముప్ప రామా రావు హాజరై, మంగళవారం రాత్రి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఈగ స్వేత రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ బహుమతిగా కుట్టు మిషన్, ద్వితీయ బహుమతిగా టైటాన్ వాచ్, తృతీయ బహుమతిగా చీరను అందజేశారు. ఈ బహుమతులన్నింటినీ ముప్పా రామారావు స్వయంగా స్పాన్సర్ చేయడం విశేషం. ఈ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని మరింత పెంచాయని స్థానికులు తెలిపారు.

# క్రీడలతో శరీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తాయి : ఎస్సై పుండ్లిక్



నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః నవాబుపేట మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలు నవాబుపేట ఎస్సై పుండ్లిక్ కబడ్డీ టీమ్ లకు ఆల్ ద బెస్ట్ చెప్తే టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండగ అంటే గ్రామాలలో యూత్ చాలామంది తాగుతూ ఎంజాయ్ చేయడం వంటి కార్యక్రమాలు చేస్తుంటారు. కానీ లింగంపల్లి గ్రామంలో కురువ సంఘం ఆధ్వర్యంలో ప్రజలంతా ఆటపాటల్లో మునిగితేలారు. ఇలాంటి కబడ్డీ, వాలీ బాల్, రానింగ్ ఆటలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. అన్నారు. యావకులు ఆడటం వల్ల ఐక్యత. శరీరంకంగా, మానసికంగా దృఢంగా ఏర్పడతారని అన్నారు. పెద్దలు చిన్నలు అని తేడా లేకుండా అందరూ కలిసి ఆటలు ఆడుతుంటే గ్రామంలో సంక్రాంతి పండుగ మర్చిపోయి ఆటలో మునిగి తేలారు. అందరూ ఒక దగ్గర చేరి ఆట ఆడడం వల్ల ప్రేమానురాగాలు పెరుగుతాయని అన్నారు. పండుగ సందర్భంగా ఆటలు నిర్వహించినందుకు కురుమ సంఘం అధ్యక్షుడు గంగ్యాడా మల్లేశం ని అభినందించారు. ఈ కార్యక్రమంలోకుర్మ సంఘము అధ్యక్షులు మల్లేశం, కుర్మ సంఘము నెంబర్లు, గ్రామ సర్పంచి వడ్ల శోభ పరమేశ్వర్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ గ్రామ యావకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాయావతి జన్మదిన వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబోయే వేడు కలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా బిఎస్పి ఇంచార్జీ రాగిరి జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు మాయావతి జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జోన్ పరిధిలోని సిది ్దపేట ఓల్డ్ బస్ స్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించే ఈ వేడుకల్లో పాల్గొనాల ని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గ్యార గోవర్ధన్, బీఎస్పీ మండల అధ్యక్షుడు భాను గౌడ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌట్టిగ వెంకటమ్మ వర్ధంతి వేడుకలు

★ తల్లి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన సిటీ కేబుల్ ఎండి నర్సింహారెడ్డి(బాబున్న)



తాండూరు రూరల్, మేజర్ న్యూస్( జనవరి 14)ః తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, తమ్ముడు తాండూరు సీటీకేబుల్ ఎండీ, స్వర్గీయ మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ గౌట్టిగ నర్సింహారెడ్డి(బాబు) తన తల్లి గౌట్టిగ వెంకటమ్మ తొమ్మిదవ వర్ధంతినీ పురస్కరించుకుని బుధవారం తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలో కీర్తిశేషులు గౌట్టిగ వెంకటమ్మ 9వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి హాజరై మహిపాల్ రెడ్డి స్మృతి వనంలో తల్లి కీర్తిశేషులు గౌట్టిగ వెంకటమ్మ సమాధికి నర్సింహారెడ్డి, సతీమణి సుస్మితారెడ్డి సంధ్య రాజశేఖర్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కోటబాస్పల్లి లోని గట్టిగా నర్సింహారెడ్డి బాబన్న తన నివాసంలో తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గౌట్టిగ రామ్ రెడ్డి, గౌట్టిగ రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగప్ప, కిష్టప్ప, బోయిని జగదీష్, కరణం చందు, గుర్రంపల్లి మధు,బురానుద్దీన్, బాలరాజు, మాశప్ప, బాలకృష్ణ, చాకలి నరసింహులు, జంగం సాయి, మాల సురేష్. చాకలి విజయ్, భరత్, బోయిని విగ్నేష్,బోయిని నవీన్, గౌసోద్దీన్, చాకలి అశోక్, కొండన్ రవి, శ్రీనివాస్, చాకలి శేఖర్, మాల అంజిలప్ప, మ్యాతారి నర్సింలు, బోయిని జగదీష్, తలారి వెంకట్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ మాల రామప్ప, భరత్. ఎండి ఇర్ఫాన్, తజుద్దీన్, చాకలి శేఖర్, తలారి నరసింహులు, దాసరి సాయప్ప, దేవనూరు నర్సింలు, వడ్డే హనుమంతు, చాకలి నరేష్, వడ్డే ప్రకాష్, వడ్డే ఎల్లప్ప, వడ్డే గణేష్, చాకలి నవీన్, దర్జీ రాజు, ఎండి బాబు, పి.రవి, జిన్ గుర్తి గోపాల్, మాల మల్కప్ప, తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం



చౌడాపూర్,మేజర్ న్యూస్ ( జనవరి 14)ః చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా కులకచర్ల మండల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు,చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు శ్రీనివాస్ కు మరియు వార్డు మెంబర్లు విజయ్ కుమార్,కుమార్ ను ఘనంగా సన్మానించడం జరిగింది.పలువురు మాట్లాడుతూ వృత్తిరీత్యా మరిన్ని పదవులు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్,కులకచర్ల మండల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు తుప్పలి ఆనంద్ కుమార్,బైండ్ల బాలకృష్ణ రావు,నాగాని వెంకట్ రాములు,సాలేటి రవికుమార్,జెట్టిగళ్ల వెంకట్,కోస్గి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు





కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 14): మండల పరిధిలోని వెంకిర్యాల శివారులోని సంజీవపురంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, 5.30 గంటలకు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, 8 గంటలకు స్వామి వారికి అభిషేకం, వినాయక పూజ, నవగ్రహ పూజ, ధ్వాజరోహణము, గణపతి హోమము, నవగ్రహ హోమము, సాయంత్రం 4 బండ్లు తిరగడం (శకటోత్సవం) కార్యక్రమాలను నిర్వహించారు. బిజేపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శకటోత్సవ కార్యక్రమంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దుల బండిలో ఎక్కి దేవాలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. శకటోత్సవంలో భాగంగా వెంకిర్యాల, విశ్వనాథ్‌పూర్, లక్ష్మీదేవునిపల్లి గ్రామాలకు చెందిన రైతులు తమ ఎద్దుల బండ్లను రంగురంగుల కాగితాలతో అందంగా ముస్తాబు చేశారు. దేవాలయం చుట్టు ఎద్దుల బండ్లతో తిరిగి తమ మొక్కులను తీర్చుకున్నారు. మొదటి రోజు బ్రహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటి ఛైర్మెన్ రాజమోని రాఘవేందర్ గౌడ్, జంగయ్య, రాములు, ఎల్ రామకృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చిన్న లింగం గౌడ్, రాజు, చెక్కల రమేష్, చందర్‌నాయక్, ఎ కృష్ణయ్య, పి సుధాకర్‌గౌడ్, రమేష్, లక్ష్మీకాంత్‌రెడ్డి, జి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

▶▶ క్రీడాకారులంతా గెలుపోటములను సమానంగా స్వీకరించాలి ▶▶ గెలిచినవారు ఆనందంతో ఆగిపోకుండ, ఓడినవారు కుంగిపోకుండ మరింత పట్టుదలతో కృషిచేసి ఉన్నతస్థాయిల్లో రాణించాలి : ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 14): క్రీడాపోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు జాతీయ సమైఖ్యతకు ఎంతగానో దోహదం చేస్తాయని మాడ్గుల మండలం ఇర్విన్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గాదెమోని యాదయ్యగౌడ్ అన్నారు. క్రీడాకారులంతా గెలుపోటములను సమానంగా స్వీకరించి గెలుపొందినవారు ఆనందంతో ఆగిపోకుండ, ఓడినవారు కృంగిపోయి నిరాశచెందకుండ మరింత పట్టుదలతో కృషి చేసి ఉన్నత స్థాయిల్లో రాణించాలని ఆయన కోరారు. సంక్రాంతిని పురస్కరించుకొని ఇర్విన్ గ్రామంలో బుధవారం యువతకు వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటుచేశారు. ఈ టోర్నమెంట్‌కు మాజీ సర్పంచ్ యాదయ్యగౌడ్, సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య ముఖ్య అతిధులుగా హాజరై వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి, క్రీడారంగం బలోపేతానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల్లో తమలో దాగివున్న ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిలకు ఎదిగి ఇర్విన్ గ్రామానికి కీర్తిప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు పల్లేటి రాములు, బావండ్లపల్లి నరేష్, మాజీ వార్డుసభ్యులు గాదెమోని మల్లేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు శంకర్, సయ్యద్ సలీం, సూధిని శ్రీకాంత్‌రెడ్డి, పగడాల వెంకటయ్య(ధర్మ), యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు గాదెమోని చంద్రశేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివ, నాయకులు జంపుల అరుణ్, సీమర్ల పవన్, రహీం, అశోక్, గ్రామ నాయకులు భూపేష్ , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్‌పేట్ ప్రశాంతి హిల్స్‌లో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ మహిళా నేత గళం

- డ్రైనేజీ, త్రాగునీరు, ఇంటిపన్నులపై ఘాటైన డిమాండ్లు - జిహెచ్ఎంసిలో విలీనం అయిన డివిజన్లను నిర్లక్ష్యం చేయొద్దు...

- నందిహిల్స్ కాలనీ ప్రజల తరపున శంషాబాద్ జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 14):జిహెచ్ఎంసి హైదరాబాద్ లోని బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల కొరతపై బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జమల్పూర్ సునీత బాలరాజ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నంది హిల్స్ కాలనీ ప్రజల తరపున ఆమె మాట్లాడుతూ... జిహెచ్ఎంసిలో విలీనం చేసినప్పటికీ తమ డివిజన్లకు కనీస సౌకర్యాలు కూడ అందడం లేదని విమర్శించారు. కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారి ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు.మురుగు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, తక్షణమే శాశ్వత పరిష్కారం చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రతి ఇంటికి నెలకు 20 వేల లీటర్ల త్రాగునీరు ఉచితంగా అందించాలని, నీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సర్కిల్లో బడుగు బలహీన వర్గాల అధిక సంఖ్యలో ఉంటూ జీవనం సాగిస్తున్న భాగంగా, ఇంటి పన్నుల్లో తగ్గింపు కల్పించాలని, పెరిగిన పన్నుల భారంతో బడుగు, బలహీన వర్గాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నాయని స్పష్టం చేశారు.

ఈ అంశాలన్నింటిని శంషాబాద్ జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకుని, బడంగ్‌పేట్ సర్కిల్ మీర్‌పేట్ వాసుల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేలా, తమ పర్యవేక్షణలోనే తక్షణ చర్యలు తీసుకుని "ప్రజలకు తీపి కబురు" ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఆమె తీవ్రంగా ఎండగట్టారు. మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పాలకులు కేవలం హామీలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని జమాల్ పూర్ సునీత బాలరాజ్ విజ్ఞప్తి తో డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పంచాయతి పాలకవర్గం శాయశక్తులా కృషి

▶▶ పల్లెతాండలో తాగునీటికి రెండు నూతన బోర్‌మోటార్లు ప్రారంభించిన సర్పంచ్, పాలకవర్గం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 14): ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామపంచాయతి అభివృద్ధికి పంచాయతి పాలకవర్గం శాయశక్తులా కృషిచేస్తుందని మాడ్గుల మండలం పల్లెతాండ ఏకగ్రీవ సర్పంచ్ ఇస్లావత్ సరితదేవిలాల్‌నాయక్ అన్నారు. గతకొంత కాలంగా పల్లెతాండలో ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించి ఇటీవలే నూతనంగా రెండు బోర్లు డ్రిల్లింగ్ చేయించడంతో పాటు తాండనాయకులు, పంచాయతి పాలకవర్గంతో కలిసి మంగళవారం రెండు బోర్‌మోటార్లను ప్రారంభించినట్లు సర్పంచ్ వివరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతి అభివృద్ధిపై సర్పంచ్ సరితదేవిలాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డుల్లో అర్హులందరికి చేరేలా పాలకవర్గం కృషిచేస్తుందని తెలిపారు.గ్రామపంచాయతిలోని అన్ని వార్డులలో అవసరమైనచోట్ల సిసి రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి రాబోవు రోజుల్లో సమస్యలు లేని గ్రామపంచాయతిగా పల్లెతాండను తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండ పాలకవర్గం పనిచేస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ మేరకు తాండాలో రెండు కొత్త బోర్లు డ్రిల్లింగ్ చేయించి మోటార్లు ఏర్పాటుచేయడంతో తమ నీటి ఇబ్బందులు తొలగిపోయినట్లు తాండవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సేవ, వార్డుసభ్యులు సక్రు, దావడ, మంజుల శ్రీను, భవాని, విజయ, మంజుల, తాండనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# తండాల్లోని యువత అన్నిరంగాల్లో రాణించాలి...

▶▶ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చింతకుంట తండా ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పూర్తి ▶▶ విజేతలుగా హైద్రాబాద్ జట్టు..రన్నర్‌గా చెన్నై జట్టు




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:14):. మండల పరిధిలోని అన్ని తండాల్లోని గిరిజన యువత శారీరకంగా దృఢంగా ఉండాలి మిరు అన్ని రంగాలలో రాణి ఇంచాల్సిన మి అందరిపై ఉందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఈ రోజు చింతకుంట తండా లో ముగిసిన చింతకుంట తండా ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొ న్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేతుల మీదుగా విన్నర్లు గా నిలిచిన హైద్రాబాద్ టిముకు మొదటి బహుమతి అందజేశారు. అనంతరం రెండవ బహుమతి చెన్నై జట్టు కు అందజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాద వ్ మాట్లాడుతూ యువత జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయస్థాయిలో గుర్తింపు పొందండి అని ఆయన అన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి, పలు అభివృద్ధి కార్యక్రమాల లో పాల్గొ నాలని, ముఖ్యంగా క్రీడల్లో తమ తమ ప్రతిభ చూపాలన్నారు. నా వంతుసహయ సాకరాలు ఉంటాయని అంజయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమములో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, సర్పంచ్ దేవి రామ్ చరణ్, గ్రీన్ ఛాలెంజ్ మండల కో ఆర్డినేటర్ వినోద్ నాయక్, పార్టీ నియోజక వర్గ సీనియర్ నాయకుడు ఇటా గణేశ్, వెంకటేశ్వరరెడ్డి, మణయ్య, నర్సింహులు, బి ఆర్ ఎస్ పార్టీ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మోనాచారీ, నరేశ్, గోవిందు, చందర్, కృష్ణ, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడానికి క్రీడలు దోహదం చేస్తాయి

★ కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం, మర్యాల వీరేశం గుప్తా



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 14): యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని లక్ష్మాపూర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం, మర్యాల వీరేశం గుప్తా అన్నారు. బుధవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ (మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్), దోసకాయల వెంకటేష్ (ఎంసీ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. టోర్నమెంట్‌లో మొత్తం 11 జట్లు పోటీపడ్డాయి.పోటీల్లో కిట్టు యాదవ్ ఫ్రెండ్స్ జట్టు ప్రథమ విజేతగా నిలిచి రూ.4,000 నగదు బహుమతిని, లక్ష్మాపూర్ సీనియర్స్ జట్టు ద్వితీయ విజేతగా నిలిచి రూ.2,000 నగదు బహుమతిని మెమెంటోలతో కలిసి అందుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల యువకులు క్రీడల ద్వారా తమ ప్రతిభను చాటేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికల గోపి ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ కటికల వైద్యనాథ్, మందస్వామి, రాజారాం శంకర్ గౌడ్, మాడమైన రామకృష్ణ ముదిరాజ్, బండి రవి, చిన్నలచ్చ మురళి గౌడ్, బందెల యాదగిరి, ఎల్ల గౌని సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగే నిజమైన సంక్రాంతి

▶▶ డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్

▶▶ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 14): తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జిల్లా ప్రజలందరికీ బుధవారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నట్లుగా "రైతు చిరునవ్వే ప్రభుత్వ విజయానికి నిజమైన కొలమానం" అని అన్నారు. రైతు కష్టానికి ఫలితం దక్కే ఈ పర్వదినం ప్రతి ఇంట్లో సిరిసంపదలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పంట చేతికి వచ్చే ఈ కాలం పల్లెల్లో కొత్త వెలుగులు నింపుతూ గ్రామీణ జీవితానికి నూతన ఉత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు మన ఆచార సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొంటూ, ఈ పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఆత్మీయంగా జరుపుకోవాలని సూచించారు. రైతు, కూలీ, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రైతు బతుకులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని స్పష్టం చేశారు. పండుగ రోజుల్లో ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రాణాంతకమైన చైనా మాంజా వాడకాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణహితమైన దారాలు, రంగులు మాత్రమే ఉపయోగించాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలోని రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.



# ఎల్లంపేట్‌లో గాయత్రి మహామంత్ర శోభాయాత్ర

★ 20 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయ పూజలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 14): ఎల్లంపేట్ మున్సిపాలిటీ కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా ఒరిస్సా పరిహార్ గాయత్రి మహామంత్ర శోభాయాత్ర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం రోజు కలశాలలో గంగాజలాన్ని తీసుకుని గ్రామ దేవతల ఆశీర్వాదం కోరుతూ, గ్రామ వీధుల్లో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ జగన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తుడుం రాజు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు రమేష్ యాదవ్, బీజేపీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కంచు గంట మహేష్, కోరుపర్తి యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పూజారులు పనిగ్రాయ్ నిర్వాహకులు గణేష్, బృందావన్, కిరోద్ సాహు, లక్ష్మీదర్ సాహు, నిత్యానంద్, శ్రీధర్, బాలేనాథ్, రంజాన్ భారిక్ లు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.శోభాయాత్ర సందర్భంగా గాయత్రి మహామంత్ర జపంతో గ్రామమంతా భక్తిమయ వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఘనపూర్ సర్పంచ్ రవీందర్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 14): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో లక్ష్యంగా పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందని ఇందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం వర్తింప చేయడం జరుగుతుందని ఘనపూర్ సర్పంచ్ రవీందర్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి సర్టిఫికెట్లను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

★ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 14): చౌడాపూర్ మండల పరిధిలోని పుర్సంపల్లి గ్రామాంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా యువజన సంఘాల,రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో యువకులు క్రీడలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అదేవిధంగా క్రీడాకారులకు గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తన వంతు సహాయంగా జెర్సీలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,కృష్ణారెడ్డి,దామోదర్ రెడ్డి, క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

★ ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్



శామీర్ పేట,మేజర్ న్యూస్ (జనవరి14) మకర సంక్రాంతి పర్వదినాన్ని పునస్కరించుకొని మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. రైతులు కష్టించి శ్రమించిన ధాన్యం ఇంటికి చేరడంతో సంక్రాంతి పండుగ మొదలవుతుందని, భోగభాగ్యాలు తెచ్చే భోగితో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని కోరారు. ప్రజలందరికీ జీవితాల్లోకి నూతన కాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మూడు చింతల పల్లి మున్సిపాలిటీ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : మాజీ సర్పంచ్ జాం రవి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి14): మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ప్రజలు సిరి సంపదలు భోగభాగ్యాలతో ఉండాలని మూడు చింతలపల్లి తాజా మాజీ సర్పంచ్ జాం రవి ఆకాంక్షించారు. ప్రజలు జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షిం చారు. సంక్రాంతి పండుగను ప్రజలం దరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.





# ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

కీసర, మేజర్ న్యూస్ (జనవరి 14)ః

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని సీతారామ నిలయం, పీఎస్ రావు నగర్, అయ్యప్ప కాలనీ, భోజనపల్లిలో బుధవారం గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భోజనపల్లి శ్రీనివాసాచార్యులు, సుందరాచార్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైదిక సంప్రదాయాలకు అనుగుణంగా సాగింది. తొలుత ఎదుర్కోళ్ల ఘట్టాన్ని వైదిక మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. దమ్మాయిగూడ, చీర్యాల, కీసర ఏరియా లతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా సుందరాచార్య స్వామి మాట్లాడుతూ..ధనుర్మాసం భక్తి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఈ మాసంలో గోదాదేవి రంగనాథ స్వామిని వివాహం చేసుకోవాలనే సంకల్పంతో నిర్వహించే పూజలు భక్తుల కోరికలను నెరవేర్చుతాయని తెలిపారు. గోదా రంగనాథ స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకోవడం వల్ల కుటుంబాల్లో శాంతి, సుఖసంతోషాలు నెలకొంటాయని, సమాజంలో ధార్మిక భావనలు మరింత బలపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ధనుర్మాస ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు క్రమం తప్పకుండ బిల్లులు విడుదల చేస్తున్న ప్రభుత్వం
- లబ్ధిదారులు ప్రభుత్వ ఇబంధనల మేరకు ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలి
- కొల్కులపల్లి భట్టు రుక్మారెడ్డి కాలనీలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 14): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇండ్లులేని నిరుపేదలకు మూడు విడతల్లో వేలాది ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయగా ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తూ ఆదుకుంటున్నదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వహాయంలో కల్వకుర్తి నియోజకవర్గవ్యాప్తంగా ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇల్లు నిర్మాణానికి నోచుకోలేదని, ప్రస్తుతం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రభుత్వం ద్వారా సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకావడంతో పేదలంతా ఆనందంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి భట్టు రుక్మారెడ్డి కాలనీలో బుధవారం స్థానికులతో కలిసి ఆయన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5లక్షల రూపాయల నిధులు మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులందరికి ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి ప్రభుత్వం బిల్లులు క్రమం తప్పకుండ విడుదల చేస్తున్నదన్నారు. లబ్ధిదారులంతా తమ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని ఆయన సూచించారు. కొల్కులపల్లి గ్రామపంచాయతికి మొదటి విడతగా 40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని, రెండో విడతలో గ్రామంలోని పేదల ప్రయోజనార్థం మరో 50 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి నివేదించినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో పూరి గుడిసెలు లేని గ్రామంగా కొల్కులపల్లితో పాటు మాడ్గుల మండలాన్ని తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎలికట్టలో సంక్రాంతి సందడి...

- యువకుల క్రీడలు... మహిళల ముగ్గుల పోటీలు...
- మహాల్ ఎలికట్టలో కబడ్డీ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ నవకిరణినర్సింహ..



ఫరూఖ్‌నగర్ ,మేజర్‌న్యూస్(జనవరి 04): మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో సంక్రాత్రి సంధడి నెలకొంది. యువత, మహిళలు క్రీడలు, ముగ్గుల పోటీలకు సన్నద్ధమయ్యారు. కాంగ్రెస్ యువ నేత బుద్దానర్సింహాముదిరాజ్ ప్రతి ఏటా సంక్రాత్రికి ముగ్గుల పోటీలు, యువతకు క్రీడల పోటీలను ఏర్పాటు చేయడం అనవాయితీగా చేసుకున్నాడు. ప్రతి ఏట మాదిరిగానే ఈసారీ కూడ గ్రామంలో సంక్రాత్రి సందడిని తీసుకొచ్చారు. బుధవారం మహాల్ ఎలికట్ట గ్రామంలో యువతకు క్రీడా పోటీలను నిర్వహించగా సర్పంచ్ నవకిరణినర్సింహా కబ్బడ్డీ పోటీలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో యువకులు క్రీడల పట్ల మక్కువ చూపుతారని, కానీ వారికి సరైన అవకాశాలు రావని, కనీసం ఇటువంటీ సమయాల్లో తమలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రతిభను చాటుతారని సర్పంచ్ నవకిరణినర్సింహా అన్నారు. ఇటీవలే యువజన క్రీడా శాఖల మంత్రిని కలిసి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు అందించాలని కోరినట్లు తెలిపారు. మంత్రి స్పందించి గ్రామీణ యువ క్రీడాకారులను వెలికి తీసేందుకు చర్యలు చేపడతాం అని సరైన వేధికలు ఏర్పాటు చేసి ప్రతిభకు సాన బేట్టే చర్యలు రానున్న రోజుల్లో చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నేడు ముగ్గుల పోటీలు... ప్రతి ఏటా మాదిరిగానే గురువారం ఎలికట్ట గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరన్న హాజరవుతారని తెలిపారు. ప్రతి ఏటా మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని, పోటీల్లో పాల్గొన్న వారికి ప్రోత్సాహక భహుమతులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ సెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ప్రతి ఇంటికి సిరిసంపదలు తీసుకురావాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 14)ః తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు కష్టానికి ఫలితం దక్కే ఈ పర్వదినం ప్రతి ఇంట్లో సిరిసంపదలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పంట చేతికి వచ్చే ఈ కాలం పల్లెల్లో కొత్త వెలుగులు నింపుతూ గ్రామీణ జీవితానికి నూతన ఉత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను మన ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ రోజుల్లో ప్రయాణాలు చేసే వారు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ప్రాణాంతకమైన చైనా మాంజా వాడకాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణహితమైన దారాలు, రంగులు మాత్రమే ఉపయోగించాలని కోరారు. అలాగే జిల్లాలోని రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. "ఈ మకర సంక్రాంతి మేడ్చల్ జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఉత్సాహం, ఆరోగ్యం, ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నరసింహారెడ్డి (బాబన్న)



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొట్టిగ నరసింహారెడ్డి (బాబన్న) బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

## వికారాబాద్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

★ బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.డి గయాజ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః వికారాబాద్ ప్రజలు సిరి సంపదలు భోగభాగ్యాలతో ఉండాలని వికారాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌డి గయాజ్ ఆకాంక్షించారు. ప్రజలు జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# మూడు చింతల పల్లి మున్సిపాలిటీ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**★ మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 14)ః మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ప్రజలు సిరి సంపదలు భోగ భాగ్యాలతో ఉండాలని మూడు చింతలపల్లి మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలు జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంటును విజయవంతం చేయండి

**★ ఎంసీ పల్లి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అనిల్ రెడ్డి**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 14)ః మూడు చింతలపల్లి మున్సిపాలిటీలోని క్రీడాకారులకు ఈనెల 16, 17,18 తేదీల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మూడు చింతలపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు చింతలపల్లి మున్సి పాలిటీలోని ఉత్సా హవంతులైన క్రీడాకారులు ఈనెల 16న ఉదయం 8 గంటలకు అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యాడారం క్రికెట్ గ్రౌండ్ లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తారని అన్నారు. కావున మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# ఆటలలో గెలుపోటములు సహజం

**★ సర్పంచ్ మంజుల వెంకటేష్**



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 14)ః యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని సర్పంచ్ మంజుల వెంకటేష్ పేర్కొన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని తుర్క ఎన్కేపల్లి గ్రామంలో జరిగిన విలేజ్ పిపిఎల్ లో ఆర్సిబి జట్టు గెలుపొందగా,సీఎస్కే జట్టు రన్నర్ ఆఫ్ నిలిచింది. గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి సర్పంచ్ 12 వేల రూపాయల తోపాటు షీల్డ్ మోమెంట్ బహుమతిగా అందజేశారు .రెండవ బహుమతి 5 వేలు ఉపసర్పంచ్ గడ్డమీది చెన్నయ్య అందజేశారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలతో శరీర దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఉల్లాసం కలుగుతాయని అన్నారు.మునుముందు జిల్లా రాష్ట్రస్థాయి జట్లలో ఆడి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరు చెట్ల కెప్టెన్లు శివకుమార్,నవీన్ కుమార్ గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన సర్పంచ్ శివరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ కోట్ల హన్మంతు



దౌల్తాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః మండలంలోని మాటూర్ గ్రామంలో గృహ జ్యోతి లబ్ధిదారులకు 200 విద్యుత్ యూనిట్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు సర్పంచ్ శివరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకం సంక్రాంతి సందర్భంగా లబ్ధిదారులకు అందజేయాలనీ విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు అని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ కోట్ల ముదిరాజ్ ,లైన్ మెన్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# బాలాపూర్‌లో అక్రమ గోవుల రవాణా...వధపై బీజేపీ ఆగ్రహం

## - రాత్రివేళ్ల అక్రమ కార్యకలాపాలతో ప్రజల ప్రశాంతతకు భంగం...స్పందించక పోతే భారీ ధర్నాకు హెచ్చరిక.. బిజెపి - కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు..



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 14): రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్లో జిహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ మల్లాపూర్ గ్రామ పరిధిలో కొనసాగుతున్న అక్రమ గోవుల రవాణా, వధ... మాంస విక్రయాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బీజేపీ నాయకుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొందరు అక్రమ వ్యాపారులు రాత్రి వేళల్లో ట్రక్కుల ద్వారా గోవులను అక్రమంగా తరలించి, బాలాపూర్ స్లాటర్ హౌస్‌లోనే నిబంధనలకు విరుద్ధంగా వధ ప్రక్రియ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అక్కడి నుంచి భారీ స్థాయిలో మాంసాన్ని నగరంలోని పలు ప్రాంతాలకు తరలించి బహిరంగంగా విక్రయిస్తున్నారని, తెలిపారు. వధ ప్రక్రియ సమయంలో వెలువడుతున్న తీవ్రమైన దుర్వాసనతో సుల్తాన్‌పూర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ అక్రమ, అమానుష కార్యకలాపాలను ప్రశ్నించిన స్థానికులను ప్రాణహానీ బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయడానికి ప్రజలు భయపడుతున్న కారణంగానే సమిష్టిగా ముందుకు వచ్చామని తెలిపారు.

బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న ఈ అక్రమ గోవుల రవాణా, వధ మరియు మాంస విక్రయాలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రామ చారి, మంగపతి నాయక్, ఎ. యాదిరెడ్డి, క్యారాగారి అరవింద్, కిరణ్ రాజ్ కుమార్, సుధాకర్, వినోద్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నూతన క్యాలండర్ ఆవిష్కరణ



శామిర్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 14)ః మూడు చింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో సూర్య నూతన క్యాలండర్?2026ను ఘనంగా బుధవారం ఆవిష్కరించారు. మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మూడు చింతలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జాం రవితో పాటు కామిడి బాల రాజేందర్ రెడ్డి, కామిడి బాబు రెడ్డి, భూపాల్ రెడ్డి, బి. యాదగిరి, బి. వెంకటేష్, బి. నర్సిములు, గిరి, హీరా లాల్, క్యాసారం శ్రీనివాస్ చారి, బాల మల్లేష్, సూర్య నేటి దినపత్రిక విలేఖరి తాటికొండ రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ విలువలు, ప్రజలకు ఉపయోగపడే సమాచారంతో రూపొందించిన ఈ క్యాలండర్ గ్రామ ప్రజలకు దిశానిర్దేశకంగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం :సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 14): క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యానికి దోహదపడతాయని సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా బుధవారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వత్తిడిని తగ్గించి, ఏకాగ్రత, క్రమశిక్షణ, సానుకూల ధృక్పతాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించి క్రీడా స్పూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ కుమ్మరి జనార్దన్, నరేందర్, లక్ష్మప్ప, సాయిలు, మహేశ్, సయ్యద్ పాష, నరహరి, అశోక్, నరేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు డిప్యూటీ సీఎం సంతకంతో కూడిన కరపత్రాలు అందజేత



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 14)ః మండలం మండల పరిదిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు హమీలలో భాగంగా గృహా జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు కుటంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మీరు వాడిన విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బులు,పిల్లల చదువుకు,ఆరోగ్య కుటుంబ అవసరాలకు ఉపయోగించు కోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేరిట కరపత్ర లేఖను విద్యుత్ శాఖ అధికారులు గృహా జ్యోతి లబ్దిదారులకు అందించి వారి నుండి కరపత్రం ముట్టినట్లు సంతకాలు సేకరిస్తున్నారు. జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్న వివరాలు కూడ తెలియజేస్తున్నారు. సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలలో జరుపుకోవా లని అట్టి లేఖలో పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాయిపల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాజు మహిళలు,విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లిలో ఫ్యూచర్ సిటీ, శంకర్పల్లి పోలీసుల ఆధ్వర్యంలో అరివ్ అలైవ్ కార్యక్రమం

### ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య










శంకర్పల్లి మేజర్ న్యూస్ (జనవరి 14) ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి వ్యవసాయ మార్కెట్ లో ఫ్యూచర్ సిటీ, శంకర్పల్లి పోలీసుల ఆధ్వర్యంలో అర్రివ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని, మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే యువత డ్రైవింగ్ లైసెన్సులు పొంది, వాహనాలను నడపాలని అన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ బండి పై వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు కూడా హెల్మెట్ తో బండిపై వచ్చిన వారికె పెట్రోల్ పోయాలని సూచించారు. శంకర్పల్లి పోలీసుల ద్వారా వాహనదారులకు తాను కూడా 100 హెల్మెట్లను అందజేస్తానని తెలిపారు. అనంతరం మార్కెట్లోని రైతులతో ముచ్చటించారు. ఉల్లికి గిట్టుబాటు ధర ఉందా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. శంకర్పల్లి వ్యవసాయ మార్కెట్ ఎప్పుడూ రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసిపి కిషన్, శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, డిఐ సమరం రెడ్డి, ఎస్సైలు దేవేందర్, సురేష్, శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, చంద్రమౌళి, అశోక్, పొడవు శ్రీనివాస్, కాంత్ రెడ్డి, చంద్రశేఖర్, మధు, మార్కెట్ కమిటీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు

▸▸ తన పుట్టిన రోజు సందర్భంగా 32 గ్రామ పంచాయతీలలో మహిళలకు ముగ్గుల పోటీలు

▸▸ కల్వకర్తి నియోజక స్థాయిలో 80 జట్లకు క్రికేట్ పోటీలు ▸▸ నియోజక వర్గం స్థాయిలోని ప్రతి గ్రామంలో ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు







తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 14) : తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు మండలంతో పాటు కల్వకుర్తి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో బుదవారం ఘనంగా నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగ మెదటగా తలకొండపల్లి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని పడకల్ గ్రామంలో, కడ్తల్ మండల కేంద్రంలో, మాడ్గుల్ మండల కేంద్రంతో పాటు అమన్ గల్, వెల్దండ మరియు కల్వకుర్తి మండలంలో తన పుట్టినరోజు సందర్బంగా కేక్ కటింగ్ చేసి మండల నాయకులతో మిఠాయిలలు పంచుకొని ఘనంగా పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది. అదేవిదంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు మొదటి బహుమతి 3వేల రూపాయల పట్టుచీర, రెండవ బహుమతి 2వేల రూపాయలు, 5బెస్టు బహుమతులుగా పట్టుచీరలు అందజేశారు. అదేవిధంగా నియోజక వర్గ స్థాయిలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకోని యువకులు 80 జట్లకు క్రికేట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికేట్ టోర్నమెంట్‌లో ముదటి బహుమతి తలకొండపల్లి జట్టు గెలుపొందగా, రెండవ బహుమతి కల్వకుర్తి జట్టు కైవసం చేసుకుంది. క్రికేట్, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు తన ధర్మపత్ని ఉప్పల మంజులతో కలిసి బహుమతులు ప్రధానం చేవారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి పద్మ నర్సింహ్మా ముదిరాజ్, మాజీ ఎంపిపి నిర్మల శ్రీశైలంగౌడ్, సర్పంచ్‌ల సంఘం మండల అద్యాక్షులు గోపాల్‌నాయక్, తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్‌యాదవ్, ఉప సర్పంచ్ కోటీశ్వర్, ఆజీ సర్పంచ్ లలిత జ్యోతయ్యా, జంగారెడ్డిపల్లి సర్పంచ్ మల్లేష్, విజయ్ కుమార్‌రెడ్డి, లక్ష్మికాంత్‌గౌడ్, కోర్ర కృష్ణనాయక్, పాండునాయక్, దేవులనాయక్, లక్ష్మణ్‌నాయక్, రవి, విఠల్, దశరథం, నర్సింహ్మా, సుధకర్, భాస్కర్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అత్యధిక సంఖ్యలో పాల్గోన్నారు.



## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్టును ఖండిస్తున్నాం

★ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 14): ఎన్‌టివి జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్‌లను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు గానీ, సంబంధిత వార్త సంస్థ గాని నిరాధారమైన, అసత్య వార్త కథనాలు రాసినా, కథనాలు ప్రసారం చేస్తే వాటిపై ఖండన కోరుకోవచ్చని, అప్పటికీ వారు స్పందించకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ ఇలా అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైంది కాదని అన్నారు. ఈ ముగ్గురూ జర్నలిజంలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులని, వీరి అరెస్టును తెలంగాణ ఫ్రీలాన్స్ జర్నలిస్టుల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని లక్ష్మీనర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఒక సూచన చేస్తూ ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారుల విషయంలో నిరాధారమైన వార్తలను ప్రసారం గాని, ప్రచురించడం కాని చేయవద్దని, ఆధారాలు ఉంటేనే వార్తలు వేయాలని, ముఖ్యంగా ఒకరి వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వార్త కథనాలు రాయకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీడియా సంస్థలదేనన్నారు. ఏది ఏమైనా జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం, అర్ధరాత్రి పూట తీవ్రవాదుల మాదిరి అరెస్టు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని, ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకొని అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని లక్ష్మీనర్సింహ్మారెడ్డి డిమాండ్ చేసారు.

## వైభవంగా రంగనాయకుల కళ్యాణోత్సవం

★ధనరాశికొండపై స్వామివారి కళ్యాణానికి హాజరై పూజలు నిర్వహించిన లక్ష్మీనర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 14): కడ్తాల్ మండలం బాలాజీనగర్‌తాండ గ్రామపంచాయతి పరిధిలోని ధనరాశికొండ రాధాకృష్ణ దేవాలయంలో బుధవారం గోదాదేవి, రంగనాయకుల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు రామావత్ బీచ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, బిఆర్‌ఎస్ మండలాధ్యక్షులు కంబాల పరమేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించిన అనంతరం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పరమేష్‌లు ఆలయ వ్యస్థాపకులు, భక్తులు, ఉత్సవ నిర్వాహకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మీనర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాలు అలవర్చుకోవాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటే సమాజంలో శాంతి సామరస్యం వెల్లివిరుస్తుందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి, ప్రత్యేక పూజ కార్యక్రమాలకు సహకరిస్తున్న భక్తులందరిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో తాండనాయకులు, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

### పోతుగల్ గ్రామ సర్పంచ్ పామేన నర్సింలు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మహిళలకు ముగ్గుల పోటీలు నగదు బహుమతుల ప్రదానం**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 14) పోతుగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పామేన నర్సింలు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఈ పోటీలు జరగగా, గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.5,000, ద్వితీయ బహుమతిగా రూ.3,000, తృతీయ బహుమతిగా రూ.2,000లను నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పామేన నర్సింలు మాట్లాడుతూ... మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండగలను జరుపుకోవాలని అన్నారు. గ్రామ మహిళలలో దాగి ఉన్న సాంస్కృతిక ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. భవిష్యత్తులో కూడ మహిళలను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.